సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,4 నవంబర్ 2024

విద్యతోపాటు విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులు, టీచర్లు, సిబ్బందిని ఆదేశించారు. రంపచోడవరం మండలం కాకవాడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గిరిజన విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో ఉంటే వెంటనే ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. ప్రతీ ఆశ్రమ పాఠశాలలో లెసన్ ప్లాన్ ప్రకారం ఎప్పటికప్పుడు సిలబస్ కంప్లీట్ చేయాలన్నారు.అదేవిధంగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమవుతున్నది, లేనిది చూడాలని, ప్రతీరోజు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ అమలు చేస్తున్నది, లేనిది విద్యార్థులను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి, మాజీ ఎమ్మెల్యే శేషారావు

పెరవలి,మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా గుంతల లేకుండా రహదారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పర్యాటకసినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నవంబర్ మూడో తేదీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలోజిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేష రావు, కూటమి నేతలతో కలిసి రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం పనులకి మంత్రి కందుల దుర్గేష్ శ్రీకరం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ గుంతలు పూడ్చే కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌకర్య వంతమైన రహదారి ప్రయాణం సాధ్యం చేయనున్నాం అన్నారు.

జిల్లాలో గుంతలు లేని రహదారుల లక్ష్యంగా

పనులకి శ్రీకారం చుట్టిన మంత్రి దుర్గేష్

జిల్లా వ్యాప్తంగా 621.55 కిలో మీటర్ల మార్గంలో రూ.4,363 లక్షలతో చేపట్టనున్న గుంతలు పూడ్చు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో గుంతలు పూడ్చే కార్యక్రమం కీలకంకానుందిఅన్నారు.మౌలికసదుపాయాలు కల్పించడం ద్వారా ప్రగతి పథంలో రాష్ట్రం పయనిస్తుంది అన్నారు.ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ, ఐఐటి తిరుపతితో ప్రభుత్వం ఒప్పందం ద్వారా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టాము అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 860 కోట్లతో 1339 కిమీల రహదారి మార్గంలో గుంతలు పూడ్చే పనులు చేపట్టడం జరుగుతోంది అన్నారు. జిల్లా వ్యాప్తంగా తొలి దశలో 215.114 కిలో మీటర్ల రహదారి మార్గంలో రూ.1,306 లక్షల 50 వేల తో గుంతలు పూడ్చే పనులు చేపట్టనున్నం అన్నారు2025 జనవరి 15 నాటికి పూర్తి చెయ్యాలని లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నాం అన్నారు .మరో 406.441 కిలో మీటర్ల రహదారి మార్గంలో గుంతలు పూడ్చేందుకు రూ.30కోట్ల 56లక్షల90 వేలతో ప్రతిపాదనలు చెయ్యడం జరిగింది అన్నారు.నియోజక వర్గాలు ప్రతి పాదించిన పనులు..నిడదవోలు నియోజకవర్గంలో రూ.11.77 కొట్లతో 71.055కీమీ.రాజమహేంద్రవరం అర్బన్ 2.495కి.మీ. రూ.15 లక్షలు.రాజమహేంద్రవరం రూరల్ 119.776కిమి రూ.577 లక్షలు. రాజానగరం 160.710 కిమీ. రూ.607 లక్షలు. అనపర్తి 86.215 కిమీ రూ.386లక్షలు.జగ్గంపేట గోకవరం-2.340కిమీ రూ.125 లక్షలు. కొవ్వూరు 28.721కిమీ రూ.400 లక్షలు. గోపాలపురం 129.183 కిమీ రూ.1135 లక్షలుతో పనులు ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఆర్డీవో రాణిసుస్మిత,జిల్లా ఆర్అండ్‌బి ఇంజనీర్ ఎస్‌బివిరెడ్డి, నిడదవోలు తెదేపాఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతి రాజు రవివర్మ,తహసిల్దార్ డి.అచ్యుతకుమారి, ఇంచార్జ్ ఎంపీడీవో సిహెచ్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, ఆర్అండ్‌బి డిఈ వెంకట రమణ,ఏఈ శ్రీనివాస్ విజయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ రూపకుమార్, వైస్ సర్పంచ్ వీరేష్ బాబు, కూటమి నాయకులు, మండల తెదేపా అధ్యక్షుడు అధికాల కృష్ణమ్మ , మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, గ్రామ తెదేపాఅధ్యక్షుడు వేంద్ర వెంకట రామమూర్తి, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు రేలంగి రాజేష్,చిట్టీడి త్రిమూర్తులు,నల్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- పుట్టి రమేష్ బాబు, పాయం దేవి

ఎటపాక, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, గోమ్ము కొత్తగూడెం ఎంపిటిసి పాయందేవి అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గోమ్ము కొత్తగూడెం పంచాయతీలో మండల పరిషత్ నిధుల నుంచి నూతనంగా బోర్లును కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అ ఏర్పాటు చేసిన బోర్లను గోమ్ము కొత్తగూడెం పాయందేవి ఎంపిటిసి మరియు మండల అధ్యక్షులు పుట్టిరమేష్‌బాబుఆదివారంకొబ్బరికాయకొట్టి ప్రారంభిం చారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి చోట గ్రామాల అభివృద్ధి కొరకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేస్తూ, అభివృద్ధి వైపు గ్రామాలు పరుగులు పెడుతున్నాయి అని, రానున్న కాలంలో రాష్ట్రంలో ఉన్న గ్రామాలన్నీ అభివృద్ధిలో అగ్రగ్రామీణఉంటాయని,అభివృద్ధి విషయం లో వెనకడుగు వేసేది లేదని, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యంఅవుతుంది అనిఆయనఅన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సారాధ్యంలో నియోజవర్గం అభివృద్ధి బాట పడుతుందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో గుత్తా వెంకన్న, పండ రమాదేవి, మాజీఎంపీటీసీ అనురాధ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి ఆదివారం ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

నేడే సత్య ప్రమోద తీర్థ ఆరాధన

కాకినాడ,మేజర్‌న్యూస్: ఉత్తరాధి మఠ యతివరేణ్యులు సత్యప్రమోద తీర్థ స్వామీజీ 27వ ఆరాధన మహోత్సవాలు కాకినాడ మద్వసభ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు కమిటీ కార్యవర్గ సభ్యులు మరియు ఇంచార్జ్ అధ్యక్షులు రాచూరి శేషగిరిరావు తెలిపారు. నాలుగో తారీఖు ఉదయం ఏడున్నర గంటలకు కాకినాడ సమీపాన ఉన్న చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వున్న శ్రీ సత్యప్రమోదతీర్థ మృత్తికా బృందావనానికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, పుష్పాలం కరణ ఇతర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మైలవరపు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి నూతన వస్త్ర సమర్పణ జరుగుతుందన్నారు. అనంతరం కాకినాడ రామారావుపేటలో ఉన్న మద్వసభ ప్రాంగణంలో స్వామీజీ వైభవం పై ఆధ్యాత్మిక ప్రసంగం ఏర్పాటు చేశామని వివరించారు. అలంకార బ్రాహ్మణులను మైలవరపు శ్రీనివాసాచార్యులు అందజేసిన నూతన వస్త్రాలతో సత్కరిస్తారని తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించడంజరుగుతుందని ఈకార్యక్రమంలోఅందరూ తప్పకుండా పాల్గొనవలసిందిగా శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు. సత్యప్రమోద్‌తీర్థ స్వామీజీ 1918లో జన్మించారని 1997నవంబర్3న తిరుక్కో విలూర్‌లో సిద్ధిపొందారని వివరించారు. స్వామిజీ బెంగుళూర్ నగరంలో జయతీర్థవిద్యాపీఠాన్ని స్థాపించారని నేడు దేశములోనే ప్రత్యేక గుర్తింపు పొందిన విద్యాపీఠంగా వినతికెక్కిందన్నారు. అనేక గ్రంధాలను రచించారని, మధ్వమత ప్రచారానికి స్వామిజీ చేసిన సేవను నిత్యమూ పండితులు కీర్తిస్తూవుంటారని అన్నారు.నేడు సత్యాత్మతీర్థ స్వామిజీని మనకు అందించిన మహానుబావులు సత్యప్రమోదతీర్థలని వివరించారు.

ఎంఆర్‌పికే మద్యం విక్రయించాలి

- సిఐ కె.వి.వి.డి.అర్జునరావు

పెద్దాపురం,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన నూతన మద్యం పాలసీ 2024 సం. పగ డ్బందీగా అమలుచేయడం జరుగుతుందని ,పెద్దాపురం ఎక్సైజ్‌సిఐ కె.వి.వి.డి. అర్జునరావు తెలిపారు.అలాగే మద్యం దుకాణాలను ప్రైవేట్ వ్యాపారులకు లాటరీల ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి ఖచ్చితంగా అన్ని నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా మద్యాన్ని ఎంఆర్‌పి రేట్లకే విక్రయించాలని, అధిక రేట్లకు అమ్మినట్లయితే చట్టపరంగాచర్యలుతీసుకోవడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా బెల్టు షాపుల నిర్వహణ చట్టప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు ఎవరు పాల్పడినా ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ సిఐ తెలిపారు.

శ్రీ రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య శిబిరం

- 150 మందికి వైద్య సేవలు.. అన్నదానం

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియ చేసారు. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మిషన్ మేనేజర్ స్వామి రఘువీరానందజీ మహారాజ్, రామకృష్ణ మిషన్ బెల్గాంనుండిస్వామి గబీరాత్మ నందజీ మహారాజ్ పాల్గొని వైద్యశిబిరాన్ని పరిశీలించారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ టి.వి సుబ్బరావు, డాక్టర్ దాసరి ఉమా మహేష్, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ సంపత్ కుమార్ సుమారు 150 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియ చేసారు.ఈవైద్య శిబిరంలో అవసరమైన వారిలో 58మందికి రక్తపరీక్షలు,8మందికి,థైరాయిడ్ పరీక్షలు 15మందికి ఫిజియోథెరపీ, ఒకరికి ఇసిజి చేసినట్లు స్వామీజీ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో రామకృష్ణ మిషన్ ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు. రోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

నేడు ఐటీడీఏ ఎదుట ఆదివాసీ నిరుద్యోగులు ధర్నా

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఈనెల 4వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ నిరుద్యోగ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కొరకు, ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సీ నిర్వహించాలని, నవంబర్ 6 వ తేదీన విడుదలయ్యే మెగా డీఎస్సీలో ఏజెన్సీ పోస్ట్ లపై స్పష్టత ఇవ్వాలని, ఆదివాసి చట్టాలను, జీవోలను కాపాడాలని ఆందోళన చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీ నిరుద్యోగ జేఏసీ ఆదివాసీ జేఏసీ, గిరిజన సంఘం ఆదివాసీ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల ఆదివాసీ నాయకులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు మద్దతుతో 4వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ కేంద్రంగా జరిగే ధర్నా కార్యక్రమంవిజయవంతం చేయాలని రంపచోడవరం లోని డైట్ కళాశాలలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేసిన తర్వాతనే ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ నియామకాలు చేపడతానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ ఊసే మర్చిపోయి మెగా డీఎస్సీ విడుదలకు సిద్ధమయ్యారని, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయకుండా ఆదివాసీ నిరుద్యోగుల ఏ విధంగా న్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గిరిజనుల మీద ప్రేమే ఉంటే వాళ్ళని అభివృద్ధి చేసే ఉద్దేశం ఉంటే కచ్చితంగా అరకు బహిరంగ సభలో చెప్పిన విధంగా జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేసిన తర్వాతే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆదివాసీ నిరుద్యోగులు అశోక్ మాట్లాడుతూ జనరల్ రిజర్వేషన్లు మెగా డీఎస్సీ విడుదల స్థానిక ఆదివాసీలకు కేవలం 6% రిజర్వేషన్ వర్తిస్తుందని ప్రభుత్వం ఒకసారి పునర్ ఆలోచన చేయాలని జనరల్ రిజర్వేషన్ తో ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ విడుదల చేయాలని చూస్తుంది కాబట్టి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులంతా చదువుకుంటున్న యువత యువకులంతా మనకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని పసిగట్టి కచ్చితంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఐటీడీఏ ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి ఆదివాసి విద్యార్థిని విద్యార్థులంతా నిరుద్యోగులంతా, ప్రజలు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సిరిమల్లె రెడ్డి, ఆదివాసీ ఉద్యోగ జేఏసీ సభ్యులు సోడే చందు, సున్నం అశోక్, సున్నం కావ్య, విద్యార్థి సంఘం నుండి వినోద్, గణేష్, జంపన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతాలలో ఉపాధి హామీ రోడ్లు వేయించండి

- అధికారులకు ప్రజలు విన్నపం

అల్లవరం,మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్ అయిన సిమెంట్ రోడ్ ఇళ్ళు ఉన్న దగ్గర వేయించాలని గ్రామ ప్రజలు శాసనసభ్యులను, అధికారులను వేడుకుంటున్నారు. ఈమేరకు అమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ను అభ్యర్థించారు. యెంట్రుకోన కాల్వగట్టున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్‌కు శాంక్షన్ అయిన రూ.14 లక్షల నిధులతో, ఇళ్ళు ఉన్న వైపు రోడ్ వేయాలని, రోడ్ ఎస్టిమేషన్‌ను మొల్లేటి ఆనందరావు ఇంటి దగ్గరనుంచి మొదలు పెట్టాలని కోరారు. ఇళ్ళు లేని మా పొలాలు దగ్గర వేయడం వలన నిధుల వృధాయే తప్పితే ప్రయోజనం లేదని, అదే ఇళ్ళు ఉన్నచోట రోడ్లు వేస్తే అందరికీ ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు. యెంట్రుకోన గ్రామ పంచాయతీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభలో లిఖీత పూర్వకంగా మొల్లేటి ఆనందరావు ఇంటి వద్ద నుంచి రోడ్ వేయాలని, ఇళ్ళు ఉన్న వద్ద పని ప్రారభించాలని పంచాయతీ కార్యదర్శికి ఇచ్చాము అని, అల్లవరం అభివృద్ధి అధికారి కృష్ణ మోహన్‌కు, మండల పంచాయతీ రాజ్ జెవి అధికారి వార్కి ఎపిఓ అధికారి శ్రీనుకి గ్రామసభ ద్వారా లిఖిత పూర్వకంగా ఇళ్ళు ఉన్న వద్ద రోడ్ ప్రారంభించాలని మొల్లేటి జయరాం, మొల్లేటి మల్లిఖార్జునరావు, మొల్లేటి భద్రం, మొల్లేటి శేఖర్, మొల్లేటి గంగాధర్, మొల్లేటి సత్యనారాయణ, మొల్లేటి శ్రీహరి, మొల్లేటి రాంకుమార్, మొల్లేటి సూర్యనారాయణ తదితరులు తెలియజేశారు.

సిపిఎం మహాసభలు కరపత్రం ఆవిష్కరణ

పెద్దాపురం,మేజర్‌న్యూస్ : నవంబర్ 15,16,17 తేదీలలో పెద్దాపురంలో జరుగుతున్న సిపిఎం కాకినాడ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మహాసభల కరపత్రం ఆదివారం యాసలపు సూర్యారావు భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా, సిపిఎం పెద్దాపురం మండల కన్వీనర్ దారపురెడ్డి క్రాంతికుమార్ మాట్లాడు తూ ప్రజా పోరాటాల సారధి వారధిగా సిపిఎం నిలబడిందని, దేశ సమైఖ్యత, సమగ్రత కాపాడడంలో ఎప్పుడు ముందుంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యపైన సిపిఎంపార్టీ ప్రజలతరపున నిలబడి పోరాడు తుందని, విద్యుత్ ఛార్జిల పెంపుదలకు వ్యతిరేకంగా, పన్నుల పెంపుదలకు వ్యతిరేకంగా సిపిఎం నిలబడిందని తెలిపారు. 15వ తేదిన పుచ్చలపల్లి సుందరయ్య జీవిత విశేషాల ఫోటో ఎగ్జిబిషన్, కవి సమ్మేళనం, 16వ తేదిన బహిరంగ సభ, 16,17 తేదిలలో ప్రతినిధుల సభలు ఉంటాయని, వీటిని జయప్రదం చేయాలని క్రాంతికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎంనాయకులు సిరపురపు శ్రీనివాస్, డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, సుబ్బలక్ష్మీ, గడిగట్ల సత్తిబాబు, చల్లా విశ్వనాధం, డి.సత్యనారాయణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కూనిరెడ్డి అరుణ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణలో నిర్లక్ష్యం

- ఆవేదన వ్యక్తం చేస్తున్న భక్తులు

అన్నవరం,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం సెలవు దినం కాబట్టి దూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి వ్రతం ఆచరించి శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అయితే అన్నవరం సత్యదేవుని అన్నదానం ప్రసాదం కోసం భక్తులు వెళ్ళగా అక్కడ భోజనం కాకుండా పులిహోర, దద్దోజనం వచ్చిన భక్తులకు వితరణ చేశారు. పులిహోర అసలు బాగోకపోవడంతో భక్తులు అక్కడే వదిలేసి వెళ్ళిపోయారని వినికిడి. చిన్న చిన్న దేవాలయాలలో సైతం ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్నదానం నిర్వహిస్తుంటే, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో అధికారుల పర్యవేక్షణలో లోపం వలనఅన్నదానంనాణ్యత లోపించిందని భక్తులు ఆరోపిస్తు న్నారు. కేవలం అన్నదానం విషయంలోనే కాక, కొంతమంది అధికారుల తీరుపైనా విమర్శలు వినవస్తున్నాయి. దర్శన మార్గంలో దేవస్థానంలో పనిచేసే అధికారులు వాళ్ళ తాలూకా వాళ్ళని అడ్డదారిలో స్వామివారి దర్శనానికి పంపిస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు.తాము సుదూర ప్రాంతాల నుండి వచ్చి స్వామివారి దర్శనం క్యూ లైన్‌లో చిన్న పిల్లలతో వేచి ఉండాల్సి వస్తుంటే, ఇలా తమ తాలూకువాళ్ళంటూ ఇతరులను ముందుగా దర్శనం చేయించడమేంటంటూ పలువురుఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఇదంతాఅధికారులకు తెలియకుండా జరగదంటూ విమర్శిస్తున్నారు.

ఏలేరు నడకదారికి డాక్టర్ విజయబాబు ఆర్థిక సహాయం

ఏలేశ్వరం,మేజర్‌న్యూస్: ఏలేశ్వరం అప్పనపాలెంలను అనుసంధానం చేసే ఏలేరు కాలువపై గల వంతెన వరదల ఉగ్రతాండవానికి కూలిపోయింది. గత ఆరు సంవత్సరాల నుంచి ఈ వంతెనపై రాకపోకలు నిలిచిపోయాయి. అనేక గ్రామాలను ఏలేశ్వరానికి కానీ సమాధానం చేసి ఈవంతెన వైకాపా ప్రభుత్వ పాలనలో ఆదరణకు నోచుకోలేదు.అప్పటినుంచిఈ ప్రాంతప్రజలు వంతెనలేక రాకపోకల కు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో విజయ ఫౌండేషన్ పేరుతో ప్రముఖ వైద్యులు సఖి రెడ్డి విజయబాబు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఏలేరు పై గల బ్రిడ్జి కూలిపోయి రాకపోకలంత్రయాన్ని గుర్తించి కూలిన బ్రిడ్జి స్థానంలో కాలినడకరాకపోకలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించు కుని తగిన ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సేవాసంస్థ కార్యకర్తలు వేల్పులు సూరిబాబు, నారాయణ రావు, రైతు సహదేవుడు, గోలనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ - ఆర్డీఓ శ్రీరమణి

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈప్రజాఫిర్యాదుల పరిష్కారవ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

కత్తులు చేతబూనితే కఠిన చర్యలు
- డిఎస్‌పి శ్రీహరిరాజు

పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్ : మెట్ట ప్రాంతాలలో కొట్లాటలు, ఘర్షణల సమయాలలో కత్తులు చేతబడుతూ దాడులు చేయడం సర్వసాధారణమయిందని, అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో 13 పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతల అమలుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్‌పి తెలిపారు. కత్తులు చేతబూనితే సెషన్స్ కేసులు, నాన్ బెయిలబుల్ కేసులు, రౌడీషీట్‌లు, భవిష్యత్‌లో ఉద్యోగాలకు, విదేశాలకు, ప్రభుత్వ పథకాలకు ఆటంకం కలుగుతుందని, కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డిఎస్‌పి సూచించారు.

నిజాయితీ అనే సంస్కృతి ద్వారా దేశపురోగతి

-అవినీతి నిర్మూలన ద్వారానే దేశాభివృద్ధి
-ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కేఎస్ రాజశేఖర్

పెరవలి,మేజర్న్యూస్ : అవినీతి నిర్మూలన ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని తణుకు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కె ఎస్ రాజశేఖర్ అన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 3వ తేదీ ఆదివారం ముక్కామల గ్రామంలో విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ కెఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ అక్టోబర్ 28వ తేదీ నుండి నవంబర్ మూడో తేదీ వరకు విజిలెన్స్ వారోత్సవాలు జరుపుతున్నామని దానిలో భాగంగా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో విజిలెన్స్ అవగాహన సదస్సు గ్రామసభ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. అవినీతి అనేది దేశ అభివృద్ధికి అడ్డుపడుతుందని నిజాయితీ ద్వారానే దేశ పురోగతి సాధ్యమని ఆయన అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో అవినీతి అనేది మచ్చుకు కూడా కానరాదు అని ఇది ప్రతి ఒక్క ఉద్యోగి ఏజెంటు నిబద్ధతతో పనిచేయడం వల్లనే సాధ్యమైందని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా ఎల్ఐసి ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు సందర్భంగా విజిలెన్స్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఇలా గ్రామాల్లో కూడా విజిలెన్స్ అవగాహనసదస్సులు ఏజెంట్ల సహకారంతో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజల సొమ్ము ప్రజల అభివృద్ధికి అనే నినాదంతో ఎల్ఐసి సంస్థ పనిచేస్తుందని దానిలో భాగంగా దేశ అభివృద్ధికి అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలలో ఎల్ఐసి భాగస్వామ్యం అవుతుందని ఆయన అన్నారు. దేశ అభివృద్ధికి 34లక్షల 78 వేల కోట్లు రూపాయలు పెట్టుబడిగా అందించిన సంస్థ ఎల్ఐసి అని సగర్వంగా చెప్పవచ్చునని ఆయన అన్నారు. సెటిల్మెంట్‌లో కూడా 99% చెల్లించి ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా ఉందని ఆయన అన్నారు. గోల్డెన్ జూబ్లీ స్కాలర్షిప్ లో పథకం కింద పేద విద్యార్థులకు 9616 మంది విద్యార్థులకు 10 కోట్ల రూపాయలు స్కాలర్షిప్‌గా మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఇదంతా ప్రజలు ఎల్ఐసి సంస్థపై ఉంచుతున్న అపార నమ్మకం వల్ల సాధ్యమైందని ఆయన అన్నారు. ఇదే మద్దతు భవిష్యత్తులో కూడా ప్రజలందరూ ఎల్ఐసి సంస్థకు ఇచ్చి ఎల్ఐసి సంస్థ భవిష్యత్ తరాలకు సేవచేసుకునే అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న ఎల్ఐసి పథకాల గురించి సభికులకు వివరించారు. వక్తలు మాట్లాడుతూ గతంలో రెండు సార్లు భీమా గ్రామ్ గా ఎన్నికైన సందర్భంలో కట్టిన రచ్చబండ పైన ఈ మీటింగ్ పెట్టడం విశేషమనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు ఎల్ఐసి సంస్థ గొప్పతనాన్ని వారు అందిస్తున్న సేవలను కొనియాడారు .ఈకార్యక్రమంలోముక్కామల గ్రంథాలయాధి కారి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ పోస్ట్మాస్టర్ కవికొండల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు బోళ్ల మంగారావు, ముక్కామల గ్రామానికి చెందిన ఏజెంట్లు సలాది ఉదయభాస్కరరావు ,కేదార్శెట్టి శ్రీనివాస్,కేదార్శెట్టి వెంకటరత్నా రావు, సానబోయిన కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ సీజ్- డ్రైవర్ పరారీ

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పేరవరం ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని శనివారం రాత్రి పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై ఎస్.రాము ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నిర్వహించిన దాడుల్లో పేరవరం నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని అడ్డుకున్నారు. దీంతో డ్రైవర్ లారీ అక్కడ వదిలి పరారయ్యాడు. గ్రామ విఆర్ఓ ఆధ్వర్యంలో లారీని సీజ్ చేసి ఆత్రేయపురం స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు, అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పట్టభద్రుల ఓటర్ల నమోదుకు అవగాహన

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఓటర్ల నమోదు కార్యక్రమం ఈ నెల 6 వ తేదీతో ముగిస్తుండడంతో ఆదివారం ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో పట్టభద్రులను గుర్తించి, ఓటు నమోదు చేసుకోవాలని కూటమి ప్రభుత్వ బీజేపీ నాయకులు వెలుగూరి హరేరామ,కొల్లా శ్రీనివాస్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

గ్రామీణ ప్రాంతాల్లో పట్టభద్రులకు అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ఓటు నమోదు చేసుకోవడం లేదని శ్రీనివాస్ తెలిపారు. కూటమి నాయకులు అధిక సంఖ్యలో ఓటర్లను నమోదు చేయించి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిబిరిశెట్టి వీర నాగ శివ,భేరి శివ,కొమ్మ సుబ్రహ్మణ్యం,మల్లగుంట రాజేష్ ,సోము అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యక్షదైవం సూర్య భగవానుడికి పూజలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : కార్తీక మాసాన్ని పరిష్కరించుకొని తొలి ఆదివారం కావడంవల్ల ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడికి ప్రతి ఇంటా సూర్య భగవానుడికి పూజలు నిర్వహించారు. తన ఇంటి ముందు ముగ్గులు వేసి సూర్య భగవానుని చిత్రపటాన్ని పెట్టి గోధుమలతో చేసిన పిండి వంటలు నైవేద్యంగా పెట్టి, ఆవు పాలు సమర్పించిపూజలు చేశారు. కార్తీక మాసం రెండవ రోజు కావడం వల్ల మండలంలోని శైవ వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి.

మనస్థాపానికి గురై ఆత్మహత్య

కొత్తపేట, మేజర్ న్యూస్ : మనస్థాపానికి గురై ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కొత్తపేట ఎస్.ఐ జి.సురేంద్ర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అవిడి గ్రామానికి చెందిన దువ్వ చంద్ర శేఖర్(43)అవిడి పంచాయితీలో స్వీపర్‌గా పనిచేసు కుంటూ ఉండేవాడు.2023లో తనను విధులనుండి తొలగించారు. అప్పటి నుండి స్థానిక నాయకులు, అధికారులను కలిసినప్పటకి తనకు ఉద్యోగం రాలేదు.దీంతో చంద్ర శేఖర్ మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరులేని సమయంలో శనివారం సీలింగ్ ఫ్యాన్‌కు లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఇంతలో బయటనుండి వచ్చిన తన కుమారుడు దువ్వ ప్రవీణ్ చూసి పోలీస్ వారికి సమాచారం ఇచ్చారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కొత్తపేట ఆసుపత్రికి తరలించారు.దీనిపై మృతుని కుమారుడు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

సమాజ సేవలో మంత్రి సుభాష్ కుటుంబం
- రెండు కుటుంబాలకు మంత్రి సుభాష్ తండ్రి సత్యం రూ.40 వేలు ఆర్థిక సహాయం

రామచంద్రపురం,మేజర్న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గంలో ఏ కుటుంబంలో కష్టం వచ్చినా మీకు అండగా మేమున్నామంటూ ఆపన్న హస్తం అందిస్తున్నారు మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబం. కష్టాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడంతోపాటు, బాధల్లో ఉన్న ఆ కుటుంబాలకు కొండంత ఓదార్పునిస్తూ ప్రజల మన్ననలు, ఆశీర్వాదాలు పొందుకుంటున్నారు. ఇటీవల పొలంలో పురుగుల మందు పిచికారి చేస్తూ అస్వస్థకు గురై మృతి చెందిన కుటుంబానికి, ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ చివరి దశలో ఉన్న కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబం చేయూతనందించి ఆదివారం రూ.40 వేలు ఆర్థిక సహాయం అందించి మీకు మేం అండగా ఉన్నామంటూ భరోసా ఇచ్చారు. వివరాల్లోకెళ్తే రామచంద్రపురం నియోజక వర్గం కె.గంగవరం మండలం అద్దంపల్లి గ్రామ నివాసి మాసాబత్తుల అప్పారావు ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. ఆ పేద కుటుంబాన్ని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం కూటమి నాయకులతో కలిసి వెళ్లి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఓట్రపూడి గ్రామ నివాసి సాలా ఈశ్వరరావు తీవ్ర అనారోగ్యంతో మంచాన పడి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు. అతని పేదరికం కారణంగా ఇద్దరు ఆడపిల్లలకు కళాశాల ఫీజులు కట్టే స్తోమత లేక ఇంటిలోనే ఉండిపోతున్నారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న సత్యం చెల్లించిపోయారు. ఆ కుటుంబాన్ని కూడా ఓదార్చి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు డిగ్రీ చదువు మధ్యలో ఆపేసిన ఈశ్వరరావు కుమార్తెను చదివించే బాధ్యత తానే వహిస్తానని, చదువు అనంతరం అర్హత ఆధారంగా ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక సహాయం అందించి, రెండు కుటుంబాల పరామర్శించిన వాసంశెట్టి సత్యంని గొప్ప మానవతావాదిగా నియోజకవర్గ ప్రజలు కీర్తిస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో తండ్రిని మించిన తనయుడుగా మంత్రి సుభాష్ ఇప్పటికే ముందుకు దూసుకెళుతున్నారు. కార్యక్రమంలో కుటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆధునిక వైద్యంలో పోషకాహారమే కీలక పాత్ర- డా॥చైతన్య

రాజమండ్రి, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో పోషకాహారం యొక్క కీలకపాత్ర గురించి అతిచక్కగా పంజాబ్ ప్రొఫిషనల్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎమ్.వి.ఎన్.ఎల్.చైతన్య అవగాహనా సదస్సుని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఎన్.ఎస్.ఎల్.వి. నరసింహం పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు మద్దుల వి.ఎస్.శ్రీరామ గుప్తా అధ్యక్షత వహిస్తూ మనం తినే ఆహారం యొక్క పోషక విలువలు తెలియకపోతే, అదే ఆహారం రోగాలకు కారణమవుతోందని తెలియచెప్పాడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. క్లబ్ పూర్వాధ్యక్షులు మోటమర్రి మాధవరావు తనయుడు ప్రొఫెసర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు. ఇందులో విద్యార్థులు వంద మంది వరకు పాల్గొన్నారు. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీలోని ఫార్మాకోగ్నోసీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా॥ చైతన్య, ఆరోగ్య సంరక్షణ నిర్వహణ మరియు వ్యాధుల నివారణలో పోషకాహారం యొక్క ప్రాథమిక ప్రాముఖ్యతను ఎత్తిచూపుతూ అంతర్దృష్టితో కూడిన ప్రసంగాన్ని అందించారు. సరైన పోషకాహారం వలన ఆరోగ్య సంరక్షణ మరియు వివిధ చికిత్సలకు మూలస్తంభంగా ఎలా పనిచేస్తుందో ప్రొఫెసర్ చైతన్య స్పష్టం చేసారు. పోషకాహార విజ్ఞాన శాస్త్రం మరియు ఆధునిక ఆరోగ్య సంరక్షణ సెట్టింగ్‌లలో దాని ఆచరణాత్మక అనువర్తనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు.కార్యక్రమంలో క్లబ్ అడ్మిన్ గ్రంధి లక్ష్మీ వసంతకుమారి, ట్రెజరర్ రాఘవరావు, డిస్ట్రిక్ చైర్ పర్సన్స్ మాధవరావు, బుచ్చిరాజు, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరర్స్ పాల్గొన్నారు. డా.చైతన్యను క్లబ్ కార్యవర్గం ఘనంగా సత్కరించారు.

ముఖ్యమంత్రి సహాయనిది నుంచి రూ.2.95 లక్షలు ఆర్థిక సహాయం అందజేత

రామచంద్రపురం,మేజర్న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.95 లక్షలు చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం రామచంద్రపురంలోని క్యాంప్ ఆఫీసులో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి ఆర్థిక సహాయంతో త్వరగా కోలుకోవాలని మంత్రి సుభాష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ ఆరోగ్యం మెరుగు కోసం ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నిధులు మంజూరుకు సహకరించిన రాష్ట్ర కార్మికశాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి అనారోగ్య సమస్యలను గుర్తించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో నిధులు విడుదల చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40 వేల రూపాయల చెక్కును కాదా ఏడుకొండలుకు, రూ.2.2 లక్షల రూపాయలు చెక్కు ఎలమంచిలి సుప్రియకు, సూరంపూడి గణేష్‌కు రూ.52,107 రూపాయల చెక్కులు మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందజేశారు.

నివాస ప్రాంతంలో మద్యం దుకాణం వద్దంటూ గ్రామస్తులు నిరసన

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి పంచాయతీకి చెంది విద్యానగర్‌లో మద్యం దుకాణం వద్దంటూ గత రెండు రోజుల నుండి గ్రామానికి చెందిన మహిళలు ఆందోళన చేపట్టారు. స్థానిక పి హెచ్‌సికి, బీసీ బాయ్స్ హాస్టల్ కు సమీపంలో, ప్రాథమిక పాఠశాలకు అలానే నివాస గ్రహాలకు మధ్యలో మద్యం దుకాణం ఎలా ఏర్పాటు చేస్తారని మహిళలు ప్రశ్నించారు. గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం దుకాణం దక్కించుకుని నివాస గృహాలు మధ్యలో ఉన్న ఒకఇంటిలో దౌర్జన్యంగా లిక్కర్ షాప్ నిర్వహించేందుకు సత విధాల ప్రయత్నించడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు.ఆ గ్రామంలోకి ఎవరు సొరపడకుండా రోడ్డు కడ్డుగా రాళ్లు ఏర్పాటు చేసి, ఇంటి గేటుకు తాళం వేసి రోడ్డు పై ఆందోళ్లన చేపట్టారు. అంతకుముందే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మద్యం షాప్ ఏర్పాటు చేస్తే అసాంఘిక కార్యకరాలు జరుగుతాయని మహిళలు ఆవేదం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు గొల్లపూడి పెద్దిరాజు, స్థానిక పోలీసులు ఆందోళన చేస్తున్న మహిళలు వద్దకు వెళ్లారు. ప్రజలకువిరుద్దంగా మద్యం షాపులు ఏర్పాటు చేయడం జరగదని ఎస్ ఐ నరసింహ మూర్తి తెలిపారు. దీంతో మహిళలు ఆందోళన విరమించారు.

ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నీరుకొండ సత్యనారాయణ



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రత్తిపాడు కాంగ్రెస్ సమన్వయకర్తగా నీరుకొండ ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నీరుకొండ సత్యనారాయణను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రత్తి పాడు నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమిం చినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికిమాజీ కేంద్ర మంత్రివర్యులు మల్లిపూడి మంగపతి పల్లం రాజుకు నీరుకొండ సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దీంతోపాటు సహకరించిన మల్లిపూడి రాంబాబు, మాదేపల్లిస త్యానందరావులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యతలను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గ పార్టీ క్యాడర్ తో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తగు ప్రణాళికలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

6న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : ఈ నెల6న మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యాదగిరేశ్వరరావు తెలిపారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం గం1:00 కు నిర్వహించనున్న సర్వ సభ్య సమావేశానికి మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు హాజరవుతారని ఇందు నిమిత్తం వివిధ శాఖల అధికారులు ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి నిమిత్తం పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో ఆదేశించారు. అలానే ఈ నెల 5 మధ్యాహ్నం గం 3:00 కు అధికారులు పూర్తి డేటా ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఉద్యోగులకు పెడింగ్ బకాయిలు విడుదల చేయాలి

కొత్తపేట, మేజర్ న్యూస్ : ఉద్యోగుల పెండింగ్ డి.ఏలు,ఐ.ఆర్ వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక ఎన్జీవో హోం నందు అధ్యక్షులు మోటూరి రామారావు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన కొత్తపేట యూనిట్ ఏపీఎన్జీవో కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశంలో రామారావు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో సభ్యత్వ నమోదు మరియు ఏపీ ఎన్జీవో మాసపత్రిక సభ్యత్వా ప్రక్రియలో భాగంగా ఉద్యోగులు అందరికీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంఘం తీర్మానించారు. పి.ఆర్.సి నూతన కమిటీని వెంటనే ప్రకటించాలని,ఉద్యోగులకు రావలిసిన పెడింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని సంఘం తీర్మానం తీసుకున్నారు.ఈకార్యక్రమంలో పూర్వపు అధ్యక్షుడు కొవ్వూరి ప్రభాకరరెడ్డి,కార్యదర్శి,నల్లా రామారావు,అసోసియేట్ అధ్యక్షుడు ఏపుగంటి సురేష్,ఉపాధ్యక్షులు నాగరాజు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.